
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి
మంగళవారం
01 జులై 2025
పేజీలు : 8



Follow :

## ప్రయివేట్ పాఠశాలల్లో
# ఫీజుల మోత



○ కార్పొరేట్ మాయాజాలం ○ చదువు తక్కువ -ఫీజు లెక్కువ

- ఒలంపియాడ్, టెక్నో కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో టోకరా
- స్థోమతకు మించి ఖర్చుతో తల్లిదండ్రులు అప్పుల పాలు
- చోద్యం చూస్తున్న ప్రభుత్వం..

**కోదాడ జనంసాక్షి:**
విద్య పూర్తిగా వ్యాపారంగా మారిపోయింది. చదువుకునే రోజులు పోయి, చదువు కొనుక్కొనే రోజులు వచ్చాయి. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు పేదవాడి శ్రమ దోపిడీగా మారింది. ఈ పోటీ ప్రపంచంలో పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు చేసిన తపన, ప్రైవేట్ విద్యాసంస్థలకి లాభ మార్గంగా మారింది. చదువు పేరుతో డబ్బుల దోపిడీకి తెరలేపారు. విద్య కు ప్రాధాన్యత పెరిగిన కొద్దీ ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు చదువును వ్యాపారంగా మార్చుకొని సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నాయి. 'ఒలంపియాడ్', 'టెక్నో, 'టాలెంట్, 'ఇంటర్నేషనల్' లాంటి అట్టిపెట్టిన ప్యాకేజీలతో పేర్లు పెట్టి డొనేషన్ల దందా నడుపుతున్నాయి. నాలుగేళ్ల ఎల్కేజీ విద్యార్థికి కనీసం రూ.10 నుంచి రూ.20 వేలు ట్యూషన్ ఫీజు వసూలు చేస్తున్నాయి. అదనంగా డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రవాణా, పుస్తకాలు, యూనిఫామ్ పేర్లపై వేలల్లో డబ్బులు గుంజు కుంటున్నాయి. పదవ తరగతి వరకు చదివించాలంటే రూ.5-10 లక్షల వరకు ఖర్చవుతోంది. సాధారణంగా జీవనోపాధి కోసం ఆటో నడిపే తండ్రి సైతం తన పిల్లల చదువుకోసం కార్పొరేట్ పాఠశాలలో చేర్పించడం అందరికీ ఉదాహరణగా మారింది. కానీ వీటిలో శిక్షణలేని ఉపాధ్యాయులు, మౌలిక వసతుల లేమితో విద్యార్థులు నాణ్యమైన విద్య పొందలేక పోతున్నారు. గుర్తింపు లేని పాఠశాలలదీ మరింత దౌర్జన్యం. అగ్గిపెట్టె లాంటి గదుల్లో తరగతులు నిర్వహించడం. యూనిఫాం, పుస్తకాలు తప్పనిసరిగా తమ వద్ద కొనాలని బలవంతం చేయడం, అధికారిక ఆమోదం లేకుండానే లక్షల్లో ఫీజులు వసూలు చేయడం అలవాటుగా మారింది. జిల్లాలోని

మిగతా 2లో

## నేడు సూర్యాపేటకు మంత్రి వివేక్ వెంకటస్వామి రాక

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నేడు సూర్యాపేట జిల్లా కేంద్రానికి రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి రానున్నట్లు మాల మహానాడు జేఏసీ సూర్యాపేట జిల్లా కో కన్వీనర్ కట్ల మురళి సోమవారం ప్రకటనలో తెలిపారు.మాల బంటి జయంతి కార్యక్రమం సందర్భంగా ప్రజా సంఘాల ఆద్వర్యంలో జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్ నందు నిర్వహించే ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్ వెంకటస్వామితో పాటు కంచె ఐలయ్య, రేంజర్ల రాజేష్, మందాల భాస్కర్ పాల్గొంటారని తెలిపారు.జిల్లాలో ఉన్న కుల సంఘాల నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. బంటి కుటుంబానికి న్యాయం జరిగేలా, దోషులకు శిక్ష పడే వరకు కలిసి రావాలని పిలుపునిచ్చారు.

## అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిఆర్ఎస్ నాయకుల ధర్నా ప్రభుత్వదిష్టి బొమ్మ దహనం

**భువనగిరి టౌన్, జూన్ 30(జనంసాక్షి)**
భువనగిరి పట్టణంలోని 35 వార్డులలో ఇందిరమ్మ కమిటీ పేరుతో కమిటీ సభ్యులు అయిన కాంగ్రెస్ పార్టీ నాయకులు డబ్బులు వసూలు చేస్తూ నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకుండా వారి కుటుంబ సభ్యులకు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మరియు వారికి నచ్చిన వారికి, డబ్బులు ఇచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులపై, మరియు రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తున్న నాయకులపై 3,4 రోజులు అవుతున్న ఈరోజు వరకు కూడా భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోనందున మరియు ఇందిరమ్మ లబ్ధిదారులకు తక్కువ ధరకు స్టీల్ మరియు ఉచిత ఇసుక ఇస్తామని మంత్రులు తెలియజేసి ఇక్కడ ఇందిరమ్మ ఇండ్లు మొదలైనప్పటికీ ఎక్కడ కూడా వారికి ఇవి అందడం లేదని వీటికి నిరసనగా ఈరోజు భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద టిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసి అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల అదనపు జాయింట్ కలెక్టర్ కి ఇందిరమ్మ ఇండ్లలలో



జరిగిన అవినీతిని విచారించి పేద ప్రజలకు మరియు నిజమైన లబ్ధిదారులకు న్యాయం జరగాలని అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని, ఇందిరమ్మ కమిటీ లను రద్దుచేసి ప్రభుత్వ అధికారుల చేత లబ్ధిదారుల నిర్ణయించాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బీరు మల్లయ్య , మాజీ మున్సిపల్ చైర్మన్ పెంట నరసింహ , నాయకులు నువ్వుల సత్యనారాయణ , అతికం లక్ష్మీనారాయణ గౌడ్, ఇట్టబోయిన గోపాల్ , అందే శంకర్,కుశంగల రాజు, కడారి వినోద్, ఖజా అజీముద్దీన్, దిడ్డికాడి భగత్, శ్రీనివాస్, నెలకొండ శివకుమార్, సుభాష్, అంజద్, పెంట నితీష్, నాగారం సూరజ్, సంతోష్ సైదులు ఇస్మాయిల్ ముజీబ్ అమీర్ ఇండ్ల శ్రీను శాగంటి నరసింహ గుర్రాల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## గుర్రంపోడులో మహిళా దారుణ హత్య

**గుర్రంపోడు జూన్ 30 (జనంసాక్షి)**



నల్గొండ జిల్లా గుర్రంపోడు మండలంలో దారుణం చోటు చేసుకుంది.మహిళపై ఓ ఆర్ఎంపీ అఘాయిత్యానికి పాల్పడి మృతికి కారణమైన ఘటన చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం జూనూతల గ్రామానికి చెందిన మంకెన జ్యోతి(35) బ్రతుకుతెరువు కోసం మిర్యాల గూడలో తన భర్త, ఇద్దరు పిల్లలతో నివాసం ఉండేవారు. జ్యోతి తన అత్త అనారోగ్యం దృష్ట్యా జూనూతల గ్రామానికి వస్తూ పోతూ ఉండేది.ఇదే క్రమంలో అదే గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు మహేష్ తో పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారి తీసినట్టు సమాచారం. ఆదివారం మిర్యాలగూడలో భర్తతో గొడవపడి జ్యోతి మల్లేపల్లికి వచ్చి మహేష్ తో కారులో వెళ్లినట్టు సమాచారం. మహేష్ జ్యోతీపై అత్యాచారం చేసి,ఏవో నాలుగు రకాల మాత్రలను బలవంతంగా మింగించి అనంతరం అపస్మారక స్థితిలోకి వెల్లాక ఇంజక్షన్ ద్వారా విష పదార్థాలను తన ఒంట్లోకి పంపించాడు. రాత్రి గుర్రంపోడు పోలీసులు పెట్రోలింగ్ వెళ్లిన సమయంలో కాచారం గ్రామ సమీపంలో నిలిపి ఉంచిన కారును గమనించారు. పోలీసులు వెళ్ళి చూడగా మహిళా అపస్మారక స్థితిలో ఉన్నట్టు గమనించి దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అనంతరం మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది.



ఆర్ఎంపీ వైద్యుడైన మహేష్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన నిజా నిజాలు పోలీసుల విచారణ అనంతరం తెలిసే అవకాశం ఉంది.

# ప్రయివేట్ పాఠశాలల్లో ఫీజుల మోత

1294 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 720 ప్రాథమిక, 186 ప్రాథమికోన్నత,388 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. దాదాపుగా 70 వేల మంది విద్యార్థులు విద్యాను అభ్య సిస్తున్నారు. కానీ ప్రభుత్వం వీటిపై సరైన పర్యవేక్షణ చేయక పోవడంతో ఫీజుల మోత తల్లిదండ్రుల జీవితాల్ని కాల్చేస్తోంది.

**డొనేషన్లతో సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్న యాజమాన్యాలు..**

సమాజంలో విద్యపై అధిక ప్రాధాన్యత పెరిగడంతో గ్రామ, పట్టణ ప్రాంతాలలో పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు చదివించడానికై ఖర్చులకు వెనుకాడడం లేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న ప్రయివేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు ఫీజులను పెంచి అందినకాడికి దండుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఏజెంట్లను పెట్టుకొని వివిధ రకాల పేర్లతో మోసగిస్తూ విద్యార్థులను పాఠశాలల్లో చేర్పించు కుంటున్నారు. వేసవి సెలవుల అనంతరం ఈ నెలలో 12 వ తేదీన పాఠశాలలు ప్రారంభం అయ్యాయి. ఎప్పటిలాగే ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలలు ఫీజుల దోపిడీకిలక్షల రూపాయల డొనేషన్లతో సామాన్య ప్రజల నడ్డి విరచడానికి సిద్ధపడుతున్నాయి. జిల్లాలో విద్యాలయాలు వ్యాపారకేంద్రాలుగా మారాయి. అందులో భాగంగా భారీగా ఫీజుల పెంపు, దుస్తులు, పుస్తకాల పేరుతో అడ్డగోలు దందాతో సామాన్య కుటుంబాల జీవితాలు చితికి పోతున్నాయి. ఆటో డ్రైవర్ సైతం తన పిల్లల బంగారు భవిష్యత్ కోసం కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నాడు. ఏండ్ల తరబడి రెక్కలు ముక్కలు చేసి సంపాదించిన డబ్బును ప్రయివేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు విద్యార్థుల చదువు కోసం తల్లిదండ్రులు దారపోస్తున్నారు. మరికొందరు మరీ అప్పులు చేసి చదివిస్తున్నారు. కానీ, శిక్షణ లేని ఉపాధ్యాయుల వల్ల విద్యార్థులు అనుకున్న రీతిలో రాణించలేక చదువులో వెనుకబడుతున్నారు. దీంతో తల్లిదండ్రులు అప్పులతో ఆవేదన చెందుతున్నారు. నాలుగేళ్ల పిల్లాడు ఎల్కేజీలో చేరాలంటే రూ.10 నుంచి రూ.20 వేల మధ్య చెల్లించాల్సి ఉంటుంది. ఇది కేవలం ట్యూషన్ ఫీజు మాత్రమే. ఇంక డొనేషన్, బిల్డింగ్ ఫండ్, రిజిస్ట్రేషన్ ఫీజు, అడ్మిషన్ ఫీజు, రవాణా, యూనిఫామ్, పుస్తకాలు, పెన్నుల ఖర్చులు అధనంగా భరించాల్సి ఉంటుంది. తరగతి పెరిగే కొద్ది 'ఫీజులు కూడా పెరుగుతుంటాయి. పదవ తరగతి చదవడానికి అన్ని రకాల ఖర్చులు కలుపుకుంటే రూ. అర లక్షకు పైగానే ఖర్చుచేయక తప్పదం లేదు.

**పాఠశాలలోనే పుస్తకాలు కొనాల్సిందే...!**

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆ పాఠశాల నుంచే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ కొనాల్సిందేనని పాఠశాల యాజమాన్యం గట్టి నిబంధనలు విధిస్తోంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలల్లో పుస్తకాల విక్రయం నిషేధం. అయినప్పటికీ కొందరు టీచర్లు, పార్ట్‌నర్ల ద్వారా అమ్మకాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

**ఒలంపియాడ్, టెక్నో, కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో...**

ఈ క్రమంలో కొన్ని పాఠశాలలు ఒలంపియాడ్, టెక్నో కాన్సెప్ట్, టాలెంట్, ఇంటర్నేషనల్ పేర్లతో యథేచ్ఛగా దందా కొనసా గిస్తున్నారు. ఇదిగాక ఒకటో తరగతి నుంచి ఐఐటి ఫౌండేషన్ అంటూ తల్లిదండ్రులను నిలువునా దోచుకుంటున్నారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన వాటితోపాటు ఎలాంటి గుర్తింపు లేని పాఠశాలల్లో కూడా ఫీజుల మోత మోగుతుంది. వసూలు చేస్తున్న ఫీజులకు, పాఠశాలలోని సౌకర్యాలకు పొంతన ఉండదనే విమర్శలు నెలకొన్నాయి. అపార్ట్మెంట్లలో ఉన్న స్కూళ్లు, అగ్గిపెట్టెల్లాంటి గదులో తరగతులు, శిక్షణ లేని ఉపాధ్యాయులతో పాటు మౌలిక సదుపాయాల కొరత పట్టి పీడిస్తున్నాయి. పుస్తకాలు, యూనిఫామ్లు తమ వద్దే కొనుగోలు చేయాలని నిబంధనలు వేధిస్తున్నాయి. ఇదిగాక డే-స్కాలర్లకు, హాస్టల్లో ఉండేవారికి వేరువేరుగా ఫీజులను నిర్ణయిస్తున్నారు. మూడో తరగతి నుంచే హాస్టల్స్ నిర్వహిస్తూ రకరకాల ఫీజులతో దోపిడీ చేస్తున్నారు. ఈ తతంగం అంతా బాహాటంగా జరుగుతున్నప్పటికీ. చర్యలు తీసుకోవడంలో విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వం విఫలమవుతున్నది.



## వ్యవసాయ రంగంలో డ్రోన్ల ఉపయోగం వల్ల రైతులకు మేలు

### గుడిపాటి సైదులు ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్

**తుంగతుర్తి జూన్ 30 (జనం సాక్షి)**

వ్యవసాయ రంగంలో అగ్రి డ్రోన్ లను వాడటం వల్ల తక్కువ ఖర్చుతో అధిక లాభాలు సాధించి రైతులకు మేలు జరుగుతుందని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు.

సోమవారం గగన్ డ్రోన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో నియోజకవర్గ కేంద్రంలో సొసైటీ కార్యాలయంలో రైతులకు అగ్రి డ్రోన్ లపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతంగానికి సాగునీరు విద్యుత్ వనరులు అందించడంతో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పు సంభవించిందని సాంకేతిక పరిజ్ఞానంతో అధిక దిగుబడులు పొందే అవకాశం ఉందని అన్నారు. వ్యవసాయ రంగంలో నూతన ఆవిష్కరణలతో మరింత ఆర్థిక లాభాలను పొందుటకు డ్రోన్స్ ద్వారా చేసే పనులపై రైతులకు అవగాహన కల్పించారు. .రైతులు పురుగు మందులను పిచికారీ చేయడానికి డ్రోన్ లను ఉపయోగించడం వల్ల రసాయనాలు పంటలపై ఏక రీతిగా ప్రయోగించ బడతాయన్నరు.ఇది ఉపయోగించిన రసాయనాల మొత్తాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందన్నారు.డ్రోన్ లు తక్కువ వ్యవధిలో పెద్ద ప్రాంతాన్ని కవర్ చేయగలవని, తద్వారా మాన్యువల్ స్ప్రేయింగ్‌కు అవసరమైన శ్రమ మరియు సమయాన్ని తగ్గిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, సొసైటీ డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం చేయూత

**రామన్నపేట, జూన్ 30 (జనంసాక్షి):** మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అండగా నిలిచారు.గ్రామానికి చెందిన నోముల రవి వర్మ (యాదయ్య ) ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబానికి చేయూత గా 14700 రూపాయలు మృతుని భార్య కు బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ యువజన సంఘం అధ్యక్షులు నోముల స్వామి ప్రధాన కార్యదర్శి ముత్యాల శివకుమార్, ఉపాధ్యక్షులు చిప్పలపల్లి స్వామి, నోముల శ్రీరాములు, ముత్యాల సాయిలు, చిప్పలపల్లి లక్ష్మయ్య, నోముల లింగయ్య,నోముల రామలింగయ్య, నోముల సుదర్శన్,నోముల లక్ష్మణ్, చిప్పలపల్లి రవీందర్, నోముల మురళి, చిప్పలపల్లి రాములు,నోముల నరేష్, నోముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందించాలి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):



సూర్యాపేట పట్టణంలో నిర్మాణం చేసిన ఇంటిగ్రేటెడ్ వెజ్,నాన్ వెజ్ మార్కెట్ ను, మహాప్రస్థానంను,బాలెంల వర్మీ కంపోస్ట్ యార్డ్ నందు నిర్వహిస్తున్న వెస్ట్ సేగ్రిగేషన్ విధానాన్ని మున్సిపల్ కమీషనర్ సిహెచ్.హనుమంత రెడ్డి పరిశీలించి సంతృపి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు మున్సిపాలిటీ వాహనాలకు తడి,పొడి చెత్తను వేరుచేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని అన్నారు.మహా ప్రస్థానాన్ని సందర్శించి అక్కడ చేపడుతున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.కాటి కాపరులు మృతి చెందిన కుటుంబాల వారి నుండి అధిక మొత్తములో డబ్బులు వసూలు చేస్తున్నారని,దీనిపై త్వరలో వారిని పిలిపించి మాట్లాడటం జరుగుతుందన్నారు.అదే విధంగా పట్టణంలో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను సందర్శించి భవనాన్ని పరిశీలించి తగు చర్యలను తీసుకునేందుకు అధికారులతో సంప్రదిస్తానని అన్నారు.ఆయన వెంట మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్,ఆర్ఐలు ఎండి.గౌసుద్దీన్,ప్రసాద్,ఇండ్ల మనోజ్ కుమార్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివప్రసాద్ ,జవాన్లు కొండేటి వెంకన్న ,రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి జగదీష్ రెడ్డి పరామర్శ



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** సూర్యాపేట పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ తండ్రి కక్కిరేణి వెంకటేశ్వర్లు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య సేవలు పొందుతూ మరణించారు. సోమవారం పట్టణంలోని వారి నివాసానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు




**రామన్నపేట, జూన్ 30 (జనంసాక్షి):** మండలంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎండీ.రహమత్ ఖాన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ.మజీద్, ప్యానల్ అడ్వకేట్ మామిడి వెంకట్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్ దంతూరి సత్తయ్య, లా అండ్ ఆర్డర్ సబ్ ఇన్స్పెక్టర్ పి.మల్లయ్య, ఎక్సైజ్ ఎస్ఐ శివ కృష్ణ లు హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ చెడు వ్యసనాలకు అలవాటు పడి ఆరోగ్యం పాడు చేసుకోవద్దని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత కలిగి ఉండాలని అన్నారు. ఇప్పుడు ఉన్న సమాజం మార్పు రావాలంటే ప్రతి ఒక్కరూ తమ వంతుగా వారు మారి పక్క వారిని మార్చే విధంగా ఉండాలని తెలిపారు. చెడు అలవాట్ల వల్ల కుటుంబాలను రొడ్డుపాలు చేయవద్దని, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని, విశ్వాసాన్ని నిలబెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ టీమ్ సభ్యులు బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కళాశాల వైఎస్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర రావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ జెసి.బాబు, ఎన్ సిసి కో ఆర్డినేటర్ డాక్టర్ రాచమల్ల శ్రీను, అధ్యాపకులు డాక్టర్ వెంకన్న గౌడ్, డాక్టర్ కృష్ణ కౌండిన్య, డాక్టర్ కృష్ణ, డాక్టర్ లక్ష్మి నీలిమ, డాక్టర్ సునీత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.అనిత, డాక్టర్ రత్నమావిల్య, డాక్టర్ బ్రహ్మం, ఎక్సైజ్, సివిల్ పోలీస్ సిబ్బంది, ఎన్ సిసి విద్యార్డులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా పార్టీకి తీరని లోటు

### మాజీ ఎంపిటిసి చెనగోని శివగౌడ్



కొండమల్లేపల్లి, జూన్ 30 (జనంసాక్షి): భారతీయ జనతా పార్టీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజసింగ్ రాజీనామా చేయడం బీజేపీ పార్టీకి తీరనిలోటు అని మాజీ ఎంపిటిసి చెనగోని శివగౌడ్ అన్నారు. రామచందర్ రావుకు రాష్ట్ర అధ్యక్ష పదవిపై కార్యకర్తల్లో అసంతృప్తిగా ఉందని బిజెపి కేంద్ర అధిష్టానం రాష్ట్రంలో అందరి నిర్ణయాలు తెలుసుకొని ప్రకటన చేయాల్సి ఉంటే బాగుండేదని అన్నారు. ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాతో రాష్ట్రంలో లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలు అయోమయంలో ఉన్నారని బిజెపి అధిష్టానం పునరాలోచించాలని అన్నారు.కొంతమంది నాయకులు డబ్బు మదంతో పార్టీలో పెత్తనం చేసే వారి సంఖ్య ఎక్కువ అవుతుందని పార్టీలో ఉన్న కొందరు నాయకులు తమ ఆధిపత్యం కొరకు తమకు అనుమాయులుగా వుండేవారికి మాత్రమే పదవులు కట్టబెట్టి పార్టీ నాశనాన్ని కోరుకుంటు న్నారన్నారు. భవిష్యత్ లో ఇలాగనే జరిగితే బీజేపీ పార్టీ తెలంగాణలో అధికారంలోకి రావడం పగటికలగానే మారుతుందని బిజెపిలో ఉన్న ముఖ్య నాయకులు వేరే పార్టీలోకి వెళ్లడం ఖాయమన్నారు. వెంటనే పార్టీ పెద్దలు గమనించాలన్నారు. ప్రధాని మోడీపై నమ్మకంతో పని చేస్తున్న కార్యకర్తలు కూడా రాష్ట్ర నాయకులు గల్లీ నాయకుల వల్ల పార్టీ నుండి వెళ్లిపోకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందని పక్క పార్టీలకు అమ్ముడు పోయే చేత గాని నాయకులను నమ్ముకుంటే పార్టీ పరిస్థితి అధోగతి కావడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

## పుస్తక ఆవిష్కరణ



**చౌటుప్పల్, జూన్ 30 జనం సాక్షి :** బీసీలకు రాజకీయం, విద్య, ఉద్యోగాలలో న్యాయం కోసం రచించిన బీసీ పొలిటికల్ జేఏసీ కోఆర్డినేషన్ చైర్మన్ సూదగాని హరిశంకర్ గౌడ్, నరసింహ గౌడ్, తీన్మార్ మల్లన్నలు రాసిన శాసనమండలిలో ప్రజా గొంతుక, బీసీలకు పెనుముప్పు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు పుస్తక ఆవిష్కరణలో సోమవారం చౌటుప్పల్‌కు చెందిన రుద్ర హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గట్టు మొగలయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ యువతను చదువు, ఉద్యోగం, రాజకీయాల నుంచి దారి మళ్లించేందుకు జరుగుతున్న కుట్రలను ఈ పుస్తకం ద్వారా అర్థం చేసుకోవచ్చు. మల్లన్న రాసిన ప్రతి వాక్యం మనలో చైతన్యం కలిగిస్తుందన్నారు. ఈ పుస్తకం బీసీలకు రాజకీయ విద్యా గ్రంథంగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎవరిని ఎక్కడ ఎదురు చూడాలో , ఏ ముట్టడి ఎక్కడ చేయాలో స్పష్టంగా తెలియజేసే పుస్తకమిదన్నారు. బీసీ సామాజిక న్యాయం కోసం బహుజన బలం సమీకరించాలనుకునే ప్రతి యువకుడు, విద్యార్థి, గృహిణి ఈ పుస్తకాన్ని తప్పక చదవాలని పిలుపునిచ్చారు.

# వైద్యో నారాయణో హరి

### ❑ వైద్యుల సేవలు ప్రశంసనీయం.. ❑ ప్రాణదాతలుగా నిలుస్తున్న డాక్టర్లు..

**దేవరకొండ,జూన్ 30 (జనంసాక్షి)**

**తల్లిదండ్రులు జన్మనిస్తే.. వైద్యులు పునర్జన్మ ఇస్తారు.. అందుకే వైద్యులను భగవంతుడితో పోలుస్తూ వైద్యో నారాయణో హరి అంటారు. ప్రాణాలను నిలబెట్టగలే శక్తి వైద్యుల చేతుల్లోనే ఉంటుంది. అందుకే వారి సేవలకు సలామ్ కొట్టాల్సిందే. ఎటువంటి విపత్కర పరిస్థితుల్లోనైనా బెధరకుండా ధైర్యంగా వైద్య సేవలు అందించేది వారే. రెండేళ్లు కరోనా విలయతాండవం చేసినా ప్రాణాలకు తెగించి వైద్యసేవలు అందించిన వైద్యులను ఎంత పొగిడినా తక్కువే. మంగళవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.**

**సవాళ్లను అధిగమిస్తున్న వైద్యులు.**

వైద్యరంగంలో అనుకోకుండా వస్తున్న సవాళ్లను వైద్యులు అధిగమిస్తున్నారు. గరంలో ప్రజలను ఎక్కువుగా మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, డయేరియా, టైఫాయిడ్, టీవీ, హెచ్ఐవీ వంటి వ్యాధులు బాధించేవి. అటువంటి రోగాలను వైద్యులు నియంత్రణలోకి తీసుకువచ్చారు. ఇటీవల కరోనా, బ్లాక్ ఫంగస్, డెల్టా వేరియంట్ వంటి కొత్త కొత్త జబ్బులు వ్యాప్తి చెందాయి. వీటిని వైద్యులు సమర్ధవంతంగా నియంత్రిస్తున్నారు.



సేవభావం తప్పనిసరి:- డాక్టర్ బి.ప్రవళిక రాథోడ్ ప్రసూతి శాస్త్ర గైనకాలజిస్ట్, దేవరకొండ

ఓపిక,సహనం ఉంటేనే. వైద్య వృత్తిని చేపట్టాలి. సేవా గుణంతో వైద్య సేవలు సేవలు అందించాలి. సమాజాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి వైద్యులు కృషి చేయాలి. అధునాతన వైద్య సేవలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి.వైద్య వృత్తి ఉన్నతమైనది. ప్రజలు డాక్టర్లను గౌరవించాలి. అదే సమయంలో వైద్యం కోసం వచ్చే రోగులతో ప్రేమగా, ఆప్యాయం గా మాట్లాడి సేవలందించాలి.



**గౌరవప్రదంగా మెలగాలి:-డాక్టర్ బి.ఆంజనేయులు** ఎమ్ ఎస్, జి ఎస్, లాప్రోస్కోపిక్ సర్జన్, దేవరకొండ

సమాజంలో వైద్యులు గౌరవప్రదంగా మెలగాలి. వైద్యులను ప్రోత్సహిస్తే వారు మరింత ఉత్సహంగా పనిచేస్తారు. వైద్యులపై ఒత్తిడి తీసుకురాకూడదు. ఒత్తిడి లేకుండా ఉంటే మెరుగైన వైద్య సేవలు అందించగలరు.వైద్య వృత్తిని చేపట్టినందుకు అదృష్టంగా భావించాలి. ప్రతి రోగిని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి.



## నిజాముద్దీన్ మృతి భాదకరం

### హుజూర్ నగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి

**హుజూర్ నగర్ రూరల్, జూన్ 30 (జనం సాక్షి):** గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ, జిల్లాస్థాయికి, అంచలంచెలుగా ఎదిగిన నిజాముద్దీన్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని హుజూర్ నగర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. నిజాం మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రిటైర్డ్ ఎస్సై దూత వెంకటేశ్వర్లు, డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుపాటి బాబురావు, కమల రాజా, కోల్ల పూడి ప్రవీణ్, అరుణ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.



## ఎమ్మార్పీఎస్ జెండా దిమ్మెలు ఏర్పాటు చేయాలి

### సమావేశంలో మాట్లాడుతున్న యాతాకుల రాజన్న

**ఆత్మకూర్ ఎస్ జూలై 7 (జనంసాక్షి):** ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని నసీంపేట గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ సంఘాల మండల స్థాయి ముఖ్య కార్యకర్తల వేశంలో ఆయన మాట్లాడారు. అన్ని ఎమ్మార్పీఎస్ దిమ్మెలు నిర్మించాలన్నారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనకై పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారినాయకత్వంలో అలుపెరుగని పోరాటం చేసి ఫలితాలు సాధించుకున్నామని, ఈ ఫలితాన్ని గ్రామస్థాయి వరకు మన జాతి బిడ్డలకు 100 ఏళ్ల భవిష్యత్తు ఉండే విధంగా పోరాట ప్రస్థానం జరిగిందని అదే క్రమంలో ఈ సమాజంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల అణగారిన కులాల హక్కులకై పోరాటం చేసి అనేక ఫలితాలు ఎమ్మార్పీఎస్ సాధించామని అన్నారు అన్ని గ్రామాల్లో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి కమిటీలు పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు చేసి జూలై 7 తారీఖున 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి బొడ్డు విజయ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మేడి కృష్ణ మాదిగ, మాదిగ కళా నేత గంట బిక్షపతి మాదిగ, ములకలపల్లి పవన్ మాదిగ, బొడ్డు కార్తీక్ మాదిగ, మహేష్ మాదిగ,మహేష్ మాదిగ, వెంకన్న మాదిగ, రాము మాదిగ, శీను మాదిగ, పగడాల వెంకన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### నిజాముద్దీన్ మృతి తీరని లోటు

#### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్, జూన్ 30 (జనంసాక్షి):** మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ మృతి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆకస్మికంగా మృతి చెందిన నిజాముద్దీన్ మృతదేహంపై పూలమాలలు వేసి సిపిఐ తరఫున నివాళులర్పించారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ అందరికీ సుపరిచితమైన నాయకుడు నిజాముద్దీన్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ, సోమ గాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 12సంవత్సరాలుగా విద్యనందించిన మాటూరి రాజు కి ఘనంగా పదవి విరమణ వేడుకలు





**భువనగిరి రూరల్, జూన్30(జనం సాక్షి)** మండలంలోని తాజ్ పూర్ గ్రామంలో గల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగ పనిచేస్తున్న మాటూరి రాజు పదవి విరమణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అవైస్ చిస్తీ మరియు విద్యాధికారి ఎం ఈ ఓ నాగవర్ధన్ రెడ్డి, డా. ర్యాకల శ్రీనివాస్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా పాఠశాల శాశ్వత దాత డా. ర్యాకల శ్రీనివాస్ పాఠశాల చిన్నారులకు సొంత నిధులతో నోట్ పుస్తకాలు,పెన్స్, పెన్సిల్స్, రబ్బర్స్ మరియు కాంపస్ బాక్సులు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా రాజు తన బోధనను పాఠశాల విద్యార్థులకు అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని, వారి పదవీకాలంలో ఎంతో మంది విద్యార్థులను గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దారని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, పార్టీలకతీతంగా నాయకులు పలువురు పాల్గొన్నారు.



# బ్రహ్మం గారి గుడికి మోక్షం ఎప్పుడో..!






- ఆధ్యాత్మిక గౌరవం తీసుకొచ్చే ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలి..
- "ధర్మం కోసం జీవించాలి, లాభం కోసం కాదు"
- "సత్యం, శాంతి, సహనం ఇవే మానవ ధర్మం..
- ఊరికి దేవాలయాలు..ఆధ్యాత్మిక నిలయాలు

**మణుగూరు, జూన్ 30 (జనంసాక్షి):** భవిష్యత్తును ముందుగా గుర్తించి మానవాళికి జరగబోయే విషయాలను చెప్పిన గొప్ప గురువు మహా జ్ఞాని ధర్మస్థాపన కోసం అవతరించిన మహానుభావుడు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఆరాధనకు కరువైంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు లో ఒకప్పుడు ఎంతో శ్రద్ధగా పూజలు జరిపే బ్రహ్మం గారి గుడి ఇప్పుడు నిర్లక్ష్యానికి గురవుతోంది. గ్రామ శివారులో ఉన్న ఈ గుడి కాలచక్రంలో భాగంగా పాడైపోతోంది. ఆలయంలో నిత్యపూజలు జరగక పోవడంతో, కాలచక్రంలో కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఉన్న ఊరిలో భక్తుల సందర్శన తగ్గిపోవడమూ, సరైన నిర్వహణ లేకపోవడమూ కారణంగా గుడి కట్టడం దెబ్బతింది. ప్రస్తుతం కొంత ఆక్రమణకు గురవుతోంది. చుట్టుపక్కల మొక్కలు పెరిగి వదిలిపెట్టిన స్థలంలా కనిపిస్తోంది. తాగుబోతులకు అడ్డగా చిన్న పిల్లలకు ఆట స్థలంగా అసాంఘిక కార్యకలాపాలు నిలయంగా మారింది.

**గ్రామస్థుల ప్రయత్నం :**
ఊరికి ఆధ్యాత్మిక గౌరవం తీసుకొచ్చే ఈ ఆలయాన్ని పునరుద్ధరించాలన్న తపన కుల పెద్దల, గ్రామస్థులలో కలుగుతోంది. "మన పూర్వీకులు ఎన్నో సంవత్సరాల క్రితమే ఈ గుడిని నిర్మించారు. ఇప్పుడు మన బాధ్యత దాన్ని రక్షించడమే," అని గ్రామ పెద్దలు చెబుతున్నారు. ఎవరో ఒకరి స్వార్థ ప్రయోజనాల కోసం గుడి స్థలం తాకట్టుకు గురవుతుంది.. పట్టణ ప్రముఖు లు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు స్థానిక ప్రజల సహకారంతో పునర్నిర్మాణానికి విరాళాల సేకరణ, యువతీ యువకుల చైతన్య కార్యక్రమాలు మొదలయ్యే దశలో ఉన్నాయి. అందరూ కులమతాలకతీతంగా కాలజ్ఞానం బ్రహ్మకు పునర్వైభవం తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

**ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలి:**
ఈ గుడి పునర్నిర్మాణానికి ప్రభుత్వ మద్దతు, అధికారుల సహకారం అవసరం. పంచాయితీ, మండల అధికారులు దీనిపై స్పందించాల్సిన సమయం ఇదే. ఆలయం పునః నిర్మితమైతే, ఆ ప్రాంతం భక్తి భావాన్ని పునరుజ్జీవింప చేయడమే కాకుండా, ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా కూడా మారే అవకాశముంది. ఆలయానికి వెళ్లే దారిలో చక్కటి శిల్ప కళ నైపుణ్యంతో దేవతా విగ్రహాలతో తీర్చిదిద్ది అందమైన అలంకరణతో ఎంతో భక్తి భావంతో ఆలయ కళా తోరణం తీర్చిదిద్దారు.

**ఆధ్యాత్మిక ప్రేరణ:**
బ్రహ్మం గారు కాలజ్ఞాని. ఆయన చెప్పిన భవిష్య వాణులు, నీతులు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆలయం పునర్నిర్మాణం గ్రామానికి భక్తి మార్గాన్ని గుర్తుచేస్తుంది పిల్లలకు ధర్మ పాఠాలను నేర్పుతుంది. గ్రామంలో ఆధ్యాత్మికత పెంపొందుతుంది. ప్రతి ఊరిలో ఉన్న గుడి బడి మన జీవన స్థితిగతులను సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేస్తుంది. ఆలయం పునర్నిర్మించడం వల్ల ఇక్కడ ప్రజలకు ఎంతో మేలు జరుగుతోంది.

**అందరి సహకారంతో :**
బ్రహ్మం గారు ఒక సాధారణ మానవుడి రూపంలో జన్మించి, అధర్మం పెరిగే కాలంలో ధర్మాన్ని స్థాపించేందుకు వచ్చిన ఋషి అని భక్తులు విశ్వసిస్తారు. ఈ గుడి నిర్మాణం ద్వారా గ్రామానికి ఒక గుర్తింపు వస్తుంది. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ అధికారులు, పట్టణ ప్రముఖులు వ్యాపారులు దృష్టి సారించి పూర్వ వైభవం తీసుకురావాలని వారందరికీ బ్రహ్మం గారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని స్థానికులు కోరుతున్నారు.

**పర్యాటకం, అభివృద్ధికి దారి:**
ఈ గుడి పర్యాటకంగా ఎంతో ఉపయోగపడుతుంది ఎత్తైన ప్రదేశం లో గుడి ఉండటం వల్ల ప్రశాంతత, ఆధ్యాత్మికతకు ఎంతో దోహదం చేస్తుంది.గుడి పునర్నిర్మాణం జరిగితే బయటి నుండి భక్తులు, సందర్శకులు వస్తారు.దీనివల్ల గ్రామంలో చిన్న స్థాయి అభివృద్ధి మొదలవుతుంది టీ స్టాల్స్, ప్రసాదం,కొబ్బరి కాయలు దుకాణాలతో స్థానికులకు ఆదాయ వనరుగా మారుతుంది.

**- ఎ.మల్లిఖార్జున చారి గ్రామ కుల పెద్ద**

**సమాజాన్ని ఏకం చేసే కేంద్రం:**
**ఈ గుడి వల్ల గ్రామస్తులు,మండల ప్రజలు ఒకే చోట కలుసుకునే అవకాశముంటుంది**
గ్రామ సమావేశాలు, సామూహిక పూజలు శుభ కార్యాలయాలు జరిపే చోటుగా ఉపయోగపడుతుంది. అన్ని కులాల వారికి ఒకే తలుపు సామాజిక ఐక్యతకు ప్రతీక కుల పెద్దలు ఒక సామూహిక గుడి ద్వారా గ్రామంలో శాంతి భద్రత కాపాడే నేతృత్వం తీసుకోవచ్చు తల్లిదండ్రులకు, యువతి యువకులకు విలువలు నేర్పించే వేదికగా ఉపయోగించవచ్చు అంతరించిపోతున్న ఆధ్యాత్మికతకు పురుడు పోయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది.

**- శ్రీశ్రీ విశ్వత్మానందగిరి స్వామి. పూజ్య గురువులు**



## విధి నిర్వహణలో అంకితభావంతో విశేషమైన
# సేవలు అందించిన వ్యక్తి వివిఎన్ఎస్ శర్మ



**కల్లూరు జూన్ 30 జనంసాక్షి)** పంచాయతీరాజ్ శాఖలో వివిధ హోదాల్లో 35 సంవత్సరాలుగా విధి నిర్వహణలో అంకితభావంతో విశిష్ట సేవలు అందించిన వ్యక్తి మండల పరిషత్ సూపర్టెండెంట్ వివిఎన్ఎస్ శర్మ అని ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ గా ఉద్యోగ పదవి విరమణ చేసిన వివిఎన్ఎస్ శర్మ వీడ్కోలు, సన్మానం మహోత్సవ కార్యక్రమం రైతు వేదికలో జరిగింది. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ వీడ్కోలు సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీవో రాజేంద్ర గౌడ్ హాజరు కాగా, పలువురు అధికారులు తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో దయగల చంద్రశేఖర్, తల్లాడ తాసిల్దార్ సురేష్ కుమార్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్ ఐ ఉమామహేశ్వరరావు, పంచాయతీరాజ్, రెవిన్యూ శాఖలకు సంబంధించిన పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేంద్ర గౌడ్, పలువురు అధికారులు మాట్లాడారు. విధి నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎలాంటి బాధ్యత అప్పగించిన సహనంతో పరిశీలించి సకాలంలో అధికారులకు నివేదిక అందించడంలో ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని సూపర్డెంట్ శర్మ సేవలను కొని ఆడారు. ఆయన శేష జీవితం సంపూర్ణ ఆరోగ్యంతో కుటుంబ సమేతంగా భగవంతుని ఆశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది, ఉపాధ్యాయులు, పలువురు తాసిల్దార్లు రెవెన్యూ శాఖ సిబ్బంది, ఎండోమెంట్ శాఖ అధికారులు, బంధుమిత్రులు ఉద్యోగ విరమణ పొందిన సూపర్డెంట్ శర్మ దంపతులను పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవో రంజిత్ కుమార్, కార్యదర్శులు నంది శెట్టి నాగేశ్వరరావు, ఎస్ కృష్ణారావు, రాంప్రసాద్, రెవిన్యూ ఆర్ఐలు ఉమామహేశ్వరరావు, సుజాత, పి ఆర్ టి యు ఉపాధ్యాయ సంఘం నాయకులు పాకాల రమేష్ ఎండి మౌలాలి, ఎండోమెంట్ శాఖ ఆలయ మేనేజర్లు కొండకింది వేణుగోపాలచార్యులు, ఎస్ వి డి ప్రసాద్, ప్రముఖ కాంట్రాక్టర్ తల్లపురెడ్డి అనిమిరెడ్డి,పలువురు రాజకీయ నాయకులు పుర ప్రముఖులు, ఈజీఎస్, ఐకెపి సిబ్బంది, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివి మెరిసిన ఆణిముత్యాలు

### ప్రైవేట్ పాఠశాలలు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విజయం

### ప్రతిభావంతులుగా నిలిచిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు




**మణుగూరు, జూన్ 30 (జనం సాక్షి):** విద్య ఎవ్వరి సొత్తు కాదు చదువుకునే ఆసక్తి ఉంటే విజయం సాధించడం గొప్ప విషయం కాదని జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానో పాధ్యాయు రాలు నాగశ్రీ అన్నారు. సోమవారం ప్రాఫిట్ షూ కంపెనీ మణుగూరు వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై 2024-2025 విద్యా సంవత్సరంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లా పరిషత్ హై స్కూల్ నందు 10 వ తరగతిలో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన కె.మహేష్ (570/600) ఫస్ట్ క్లాస్ జె. షణ్ముఖ శ్రీ సాయి (520/600) సెకండ్ క్లాస్ సాధించిన విద్యార్థులను గుర్తించి వారికి మెమొంటో , షీల్డ్, కాలేజ్ బ్యాగ్ తో పాటు ఒక జత బ్రాండెడ్ షూ వారిద్దరికీ బహుమతులుగా ఇచ్చి సన్మానించారు. ఇది గొప్ప విజయంగా భావిస్తున్నాను. ఈ ఏడాది ఎక్కువ ఉత్తీర్ణత శాతం తీసుకురావాలనే బాధ్యత పెరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మెరుగైన విద్య అందుతుందని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మణుగూరు ఎస్సై లు మేడ ప్రసాద్ , రంజిత్ లు విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో

# ఉద్యమకారులకు 20 శాతం కేటాయించాలి



**కల్లూరు జూన్ 30 (జనంసాక్షి):** సార్వత్రిక ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, తెలంగాణలో అధికార కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఉద్యమకారులకు 20 శాతం ప్రత్యేక కోటా కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్ ఎస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు అబ్దుల్ హబీబ్ ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు సత్తుపల్లి డివిజన్ పరిధిలోని కల్లూరు మున్సిపాలిటీపట్టణ సెంటర్లో టి యు ఎఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో శాంతియుత నిరాహార దీక్ష సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమకారులతో పాటు దీక్షా శిబిరంలో కూర్చొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమ కారులను గుర్తించటానికి ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసి ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఉద్యమకారులకు ఇస్తానన్న 250గజాల ఇంటి స్థలం పెన్షన్ సౌకర్యం కల్పించడంతోపాటు రాష్ట్రం ప్రభుత్వం ఉద్యమకారులకు అండగా నిలవాలని కోరారు. గ్రాపంచాయతిలు, మున్సిపాలిటీ ఎన్నికల నాటికి ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో టీయూఎఫ్ డివిజన్ కార్యదర్శి కిన్నెర వెంకటేశ్వరరావు కల్లూరు మండల అధ్యక్షులు దోమతోట్టి పకీరు, కార్యదర్శి దంతోటి వెంకటేశ్వర్లు, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, బోనోతు చంద్రమోహన్, పరిగడుపు కృష్ణయ్య, గూడా రాజు, కందుల రామోజీ,రాయల సుందర రావు, పీరెల్లి బాబూరావు, నినావత్ నాగరాజు, బెరెల్లి వెంకటేశ్వర్లు, దంతోజు సత్యనారాయణ,పప్పుల కృష్ణ పెనుగొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జులై 5న రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్. బి చంద్రకుమార్ రాక




**మధిర, జూన్ 30 జనం సాక్షి:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐ ఏ ఎల్) ఖమ్మం జిల్లా సమితి ఆధ్వర్యంలో జులై 5వ తేదీన మధిరలో నిర్వహించనున్న న్యాయవాద అవగాహన తరగతులకు హైకోర్టు రిటైర్డ్ జస్టిస్ బి. చంద్రకుమార్ హాజరు కానున్నారని సీనియర్ న్యాయవాది వాసిరెడ్డి వెంకటేశ్వరరావు తెలియజేశారు. మధిరలో జరిగిన న్యాయవాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం న్యాయవ్యవస్థలో వచ్చిన మార్పులను న్యాయవాదులకు అవగాహన కలిగించాలనే ఉద్దేశంతో ఈ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. 2024జూలై 1వ తేదీ నుండి అమలవుతున్న నూతన చట్టాలైన భారతీయ నాగరిక సురక్ష సంహిత - 2023, భారతీయ న్యాయ సంహిత - 2023 , భారతీయ సాక్ష్య అధికారనియం - 2023 చట్టాలపై అవగాహన కల్పిస్తారన్నారు. న్యాయవాదిగా ఎంతో అనుభవం కలిగి అనంతరం న్యాయమూర్తిగా ఎంపికై విశేష సేవలు అందించిన రిటైర్డ్ జస్టిస్ బి చంద్రకుమార్ ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్ ఇన్ క్రిమినల్ కేసెస్ తోపాటు ప్రొఫెషనల్ ఎథిక్స్ అండ్ న్యూ క్రిమినల్ మేజర్ యాక్ట్స్ అను అంశములపై వివరణాత్మకంగా బోధించనున్నట్లు ఆయన తెలిపారు. జస్టిస్ చంద్రకుమార్ పదవి వివరణ తర్వాత కూడా సమాజంలో మార్పు తీసుకురావటానికి అనునిత్యం కృషి చేస్తున్నారన్నారు. మొదటిసారిగా మధిర ప్రాంతంలో నిర్వహిస్తున్న అత్యంత విలువైన ఈ తరగతులను మధిర పరిసర ప్రాంత న్యాయవాద సోదర సోదరీమణులు వినియోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ లతీఫ్, ఓరుగంటి శేషగిరిరావు, మధిర బార్ అసోసియేషన్ అధ్యక్షులు పుల్లారావు , ప్రధాన కార్యదర్శి జె రమేష్, ఐఏఎల్ జిల్లా ఉపాధ్యక్షులు కావూరి రమేష్, తేలపోలు వెంకట్రావు, ప్రచార కార్యదర్శి జీవీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, న్యాయవాదులు డి జగన్మోహన్ రావు , కోట జ్ఞానేష్, సిహెచ్ రామరాజు , జి శ్రీనివాసరావు , తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఎస్సీ సామాజిక

# వర్గానికి కేటాయించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి



**రామన్నపేట, జూన్ 30 (జనంసాక్షి):** ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు నల్గొండ డిసిసి అధ్యక్ష పదవి ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తరువాత నకిరేకల్ పార్టీని బుధ స్కందాలపై మోస్తూ ఎన్నో సేవలు చేశారు. గత ఎన్నికల్లో నకిరేకల్ నుండి కాంగ్రెస్ టికెట్ ఆశించారు కానీ జరగలేదు. దాంతో అధిష్టానం రానున్న రోజుల్లో సముచితమైన స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారని, ఇచ్చిన నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం తన వంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కు డిసిసి అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తే జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని ఎమ్మార్పీఎస్ రామన్నపేట మండల అధ్యక్షులు నోముల చిరంజీవి కోరారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం నూతన మ అధ్యక్షుని ఎన్నిక



**ఆత్మకూర్ (యస్) జూన్ 30 (జనంసాక్షి):** గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం సమావేశం మండల కేంద్రం లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఉద్యోగుల సంఘం మండల నూతన అధ్యక్షుని గా తిప్పర్తి గంగరాజు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గంగరాజు మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నాకు ఇచ్చినటువంటి బాధ్యతను నిర్వర్తిస్తానని అనునిత్యం గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలపై పోరాడుతానని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గా కలకొట్ల మాల్సూర్, కార్యదర్శి గా %జూ% వెంకటేష్, ఉపాధ్యక్షులు గా ముల్కలపల్లి నాగమ్మ, ఇరుగు రాములు, కోశాధికారి మాతంగి నాగయ్య సహాయ కార్యదర్శి సూరారపు లక్ష్మణ్, గౌరవ అధ్యక్షులు దాసరి అంజయ్య, మండలి వీరన్న, నవీలే వెంకన్న, తన్నీరు వెంకన్న,పిడమర్తి ప్రసాద్,బొడ్డు పీటర్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




## ప్రమాద సూచిక బోర్డ్ ను పర్మినెంట్‌గా

# ఫిట్ చేయించిన ఆళ్లకుంట

**కల్లూరుజూన్ 30 (జనంసాక్షి)** కల్లూరు పట్టణంలో జాతీయ ప్రధాన రహదారిపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో డివైడర్ క్రాసింగ్ వద్ద ప్రమాద సూచిక బోర్డ్ను పర్మినెంట్గా యువజన కాంగ్రెస్ నాయకులు ఆలకుంట నరసింహారావు సోమవారం కాంక్రీట్ తో ఫిట్ చేయించారు. జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్ రోడ్డుకు సమాంతరంగా ఉండటం ఎలాంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో డివైడర్ కనిపించక ఇటీవల గత కొంతకాలంగా రాత్రి సమయాల్లో పలు వాహనదారులు డివైడర్ పైకి ఎక్కి ప్రమాదాల బారిన పడిన సంఘటనలు జరిగాయి. వాహనదారులు నిత్యం ప్రమాదానికి గురి అవుతున్న సంఘటనలు దృష్ట్యా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి సూచనల మేరకు కల్లూరు పోలీస్ స్టేషన్ వారి విన్నపం మేరకు కెసిపి 65 ట్రస్ట్ వారు అందించిన సూచిక బోర్డ్ లను కాంక్రీట్ తో పర్మినెంట్ గా ఏర్పాటు చేశారు. ప్రమాదాల నివారణకు రోడ్డు క్రాసింగ్ డివైడర్ వద్ద ప్రమాద హెచ్చరిక గుర్తింపు బోర్డులు ఏర్పాటు చేయటం పట్ల ప్రజలు వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిజాముద్దీన్ మృతి తీరని లోటు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్

**హుజూర్ నగర్ రూరల్, జూన్ 30 (జనం సాక్షి):** మండల పరిధిలోని లింగగిరి లో మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు నిజాముద్దీన్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం గుండెపోటుతో మృతి చెందిన నిజాముద్దీన్ మృతదేహంపై పూలమాలలు వేసి సిపిఐ పార్టీ తరఫున నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరికీ సుపరిచితమైన నాయకుడు నిజాముద్దీన్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే వారన్నారు. అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని ప్రజా సమస్యల పరిష్కారం లో, అభివృద్ధిలో లింగగిరి ని ముందుంచారన్నారు. సిపిఐ పార్టీ తరఫున నిజాముద్దీన్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి దేవరం మల్లేశ్వరి, యల్లావుల రమేష్, మామిడి వెంకయ్య, దొంతగాని సత్యనారాయణ, సోమగాని కృష్ణ తదితరులు ఉన్నారు.



# వైద్య వృత్తి ఎంతో పవిత్రం వైద్యులు ప్రాణదాతలు

## ○ డాక్టర్ భరత్ సింగ్ ఎంబిబిఎస్ ఎండి






**కొండమల్లేపల్లి, జూన్ 30 (జనంసాక్షి):** ప్రతి ప్రాణం ముఖ్యం అని నమ్మి ప్రాణాలను కాపాడటానికి అవిశ్రాంతంగా కృషి చేసి జీవితాలను కాపాడటానికి మెరుగుపరచడానికి కట్టుబడి ఉన్న దేశంలోని వైద్యులు ఆరోగ్య సంరక్షణ నిపుణులను గౌరవించటానికి జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. వైద్యులు వారి వృత్తి పట్ల వారి నిబద్ధతను జరుపుకుంటారు. భారత ప్రభుత్వం 1991లో జూలై1న జాతీయ వైద్యుల దినోత్సవంగా అధికారికంగా ప్రకటించింది. ప్రముఖ వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్ర్య సమర యోధుడు ప్రముఖ రాజకీయ నాయకుడైన డాక్టర్ బిధాన్ చంద్ర రాయ్ జన్మదిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం డాక్టర్స్ డే దినోత్సవాన్ని ఘనంగా జరుపుతారు. భారతదేశం స్వాతంత్ర్యం పొందిన తర్వాత డాక్టర్ రాయ్ పశ్చిమ బెంగాల్ యొక్క మొదటి ముఖ్యమంత్రి. ఆయనకు 1961లో భారత రత్న అవార్డు లభించింది. కరోనా కాలంలో ప్రజలకు దేవుళ్లు వైద్యులే కరోనా సమయంలో ప్రజలకు వారందించిన సహకారాన్ని ఎవ్వరూ మరిచిపోలేరు. ఫ్రంట్ లైన్‌లో ఉండి అందరికి సేవలందించారు. మందులు వ్యాధులను నయం చేస్తాయి. కానీ వైద్యులు మాత్రమే రోగులను నయం చేయగలరు అన్న మాట డాక్టర్లకు సరిగ్గా సూటవుతుంది. ఇన్ని సేవలను అందిస్తున్న వైద్యులను స్మరించుకోవడం కచ్చితంగా ఎంతో అవసరం.

వైద్యో నారాయణో హరి అంటారు ప్రాణం పోసే వాడు దేవుడైతే ప్రాణాలను నిలబెట్టే వారు వైద్యులు వైద్యులను దేవుళ్లతో సమానంగా పూజిస్తారు అందుకే వైద్యో నారాయణో హరి అనే సామెత చిరస్థాయిగా నిలిచిందని మంగళవారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ భరత్ సింగ్ ఎంబిబిఎస్ ఎండి, జనరల్ మెడిసిన్, జనరల్ ఫిజీషియన్ అండ్ డయాబెటాలజిస్ట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ప్రభుత్వం మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ గుల్లగూడ నల్లగొండ అని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా డాక్టర్ భరత్ సింగ్ మాట్లాడుతూ అన్ని వృత్తుల కెల్లా వైద్య వృత్తి పవిత్రమైనదని మానవీయ సేవ యొక్క కృషిని గుర్తించుట లక్ష్యంగా ప్రతి సంవత్సరం జూలై 1న జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకుంటున్నాం అని అన్నారు భారతదేశంలో మొదటిసారిగా 1991 నుండి జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుతున్నారని దేశం కోసం రోగుల కోసం గొప్ప సేవలందించి వైద్య రంగానికి విశేష కృషి చేసిన డాక్టర్ బి.సి.రాయ్ జయంతిని జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు.

వైద్య వృత్తిని నమ్ముకుని పేద ప్రజలకు సేవ చేస్తునే మానవత్వాన్ని చాటుకుంటున్నారు డాక్టర్ భరత్ సింగ్. కొండమల్లేపల్లి మండలంలో మారుమూల ప్రాంతాల ప్రజలు సూపర్ స్పెషాలిటీ కార్పొరేట్ ఆసుపత్రులలో వేలల్లో లక్షలు వృధా ఖర్చులు చేయకుండా కొండమల్లేపల్లి మండలంలో పేద మధ్య తరగతి మారుమూల ప్రాంతాల ప్రజలు జైరాం హాస్పిటల్ అండ్ డయాగ్నటిక్ సెంటర్ లో అధిక షుగర్ సమస్యలు, థైరాయిడ్, విష జ్వరములు, డెంగ్యూ, మలేరియా, మూర్ఛ వ్యాధి, పాయిజనింగ్ కేసులు, ఆయాసం, ఉబ్బసం, కామెర్లు, ఊపిరితిత్తులు నిమ్ము పట్టడం, దీర్ఘకాలిక దగ్గు, తేలు, పాము కాటులు, గ్యాస్ ట్రబుల్, జీర్ణకోశ వ్యాధులు, రక్తహీనత, చాతి ఇన్ఫెక్షన్లు , అధిక కొలెస్ట్రాల్, నిమోనియాల జ్వరం, గుండె కాలేయం సంబంధిత సమస్యలు, పక్షవాతం, మూతి వంకర, టీబీ, కుష్టు వ్యాధి, బోధకాలు, అన్ని రకాల అలర్జీలు, రుతుక్రమ సమస్యలు, జనన పూర్వ కన్సల్టేషన్ లాంటి అన్ని రకాల రోగాలకు మానవతా దృక్పథంతో అప్డేట్ టెక్నాలజీలతో చికిత్సలు చేయబడునని ప్రజలు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొండమల్లేపల్లి పట్టణంతో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో అవగాహన, అర్హతలేని, టెస్టులు చేయకుండానే మందులు ఇచ్చే వారిపట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచించారు. జైరాం హాస్పిటల్ లో రోగులకు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉంటారని అధునాతన టెక్నాలజీతో అన్ని రకాల రోగాలకు చికిత్సలు చేయబడునని పేద మధ్యతరగతి అన్ని వర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలుపుతూ ఆరోగ్య విషయాలలో వైద్యుల సూచనలు పాటిస్తూ వైద్యులకు సహకరించాలని తెలిపారు. అనంతరం ప్రజలందరికీ వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



## పేద కుటుంబానికి గల్లీ బాయ్స్ యూత్ ఆర్థిక సహాయం

**రామన్నపేట, జూన్ 30 (జనంసాక్షి):** మండలంలోని నీర్నెముల గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు నిరుపేద మృతుని కుటుంబానికి ఆర్థిక సహకారం అందించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని నీర్నెముల గ్రామంలో ఆటో డ్రైవర్ గా పనిచేసిన నోముల రవి వర్మ ( యాదయ్య) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం గల్లీ బాయ్స్ యూత్ సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి 8600/- రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో నోముల గణేష్, నోముల కళ్యాణ్, నోముల నవీన్ , చిప్పలపల్లి మధు, నోముల సాయి, నోముల అరుణ్, నోముల బన్నీ, ముత్యాల గణేష్, చిప్పలపల్లి రాజు, నోముల నిఖిల్, ముత్యాల చరణ్, నోముల అజయ్, జోగు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

### మాజీ మంత్రిని కలిసిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

## పాశం గోపాల్ రెడ్డి

గుర్రంపోడు: జూన్ 30 (జనంసాక్షి)



మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, నీ గుర్రంపోడు మండలం పాశంవారి గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి, ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి, నివాసంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గుర్రంపోడు మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా చూడాలని జగదీశ్వర్ రెడ్డి తెలిపినట్లు ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని జగదీష్ రెడ్డి అన్నట్లు ఆయన పేర్కొన్నారు. గుర్రంపోడు మండలంలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## తుంగతుర్తికి గతంలో ఉన్న బస్సులను పునరుద్ధరించాలి

### మల్లె పాక సాయిబాబా... బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి



తుంగతుర్తి జూన్ 30 (జనం సాక్షి) గతంలో తుంగతుర్తి నుండి ఖమ్మం . హనుమకొండ. హైదరాబాద్ జగద్గిరిగుట్ట లకు ఆర్టీసీ బస్సులు ఉండేవని ఇటీవల వాటిని రద్దు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. సోమవారం తుంగతుర్తికి గతంలో ఉన్న ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో డిపో మేనేజర్ కు వినతి పత్రం సమర్పించి మాట్లాడారు నియోజకవర్గకేంద్రం నుండి గతం లో నడిపిన ఆర్టీసీ సేవలు పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు . నియోజకవర్గ కేంద్రం నుండి ఉదయం ఖమ్మం అన్నారం హైదరాబాదు హనుమకొండ గతంలో నడిచినటువంటి బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు నియోజకవర్గ కేంద్రమైనప్పటికీ తుంగతుర్తి కి బస్సు సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆసుపత్రులు అవసరం నిమిత్తం ఖమ్మం హనుమకొండకు నిత్యం ప్రయాణిస్తారని గతంలో నడిపిన సర్వీసులను పునరుద్ధరించి నూతనంగా ఎలక్ట్రిక్ బస్సులు డిపో 79 వచ్చాయని అందులో కొన్నిటిని తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రం నుండి నడపాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు

### బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి బీసీలను విస్మరించడం పట్ల

## తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం..

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్



**మిర్యాలగూడ, జూన్ 30 ( జనంసాక్షి)** బిజెపి అంటేనే బ్రాహ్మణ పార్టీగా ఈరోజు నిరూపించుకుందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర శాతం లేని వారికి బిజెపి అధ్యక్ష పదవి ఏ విధంగా కట్టబెడతారని,60 శాతం ఉన్నటువంటి బీసీలను మోసం చేయడమే బిజెపి పని అని అన్నారు. బీసీ ఉద్యమం ఇంత పెద్ద ఎత్తున జరుగుతున్న సమయంలో బిజెపి పార్టీ ఒక అగ్రకుల సామాజిక వర్గానికి రాష్ట్ర అధ్యక్ష పదవి కట్టడం నిజంగా ఇది బీసీల వ్యతిరేక చర్య అని అన్నారు గతంలో అసెంబ్లీ ఎన్నికల ముందు బీసీల ఓట్ల కోసం బీసీని ముఖ్యమంత్రి చేస్తామని హామీ ఇచ్చి ఎన్నికల తర్వాత కనీసం బిజెపి ఫ్లోర్ లీడర్ నేతగా కూడా బీసీకి అవకాశం ఇవ్వలేదని బిజెపిని బీసీలు ఇక అసలు ఎవరు నమ్మరని బిజెపి పార్టీ బీసీలను ఊడిగం చేస్తానికి ఉపయోగించు కుంటుందని రాజకీయంగా బీసీలను ఆ పార్టీ ఎప్పుడు అనగతొక్కుతూనే ఉంటుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడుగా ఇంజమూరి శ్రీకాంత్..



నేరేడుచర్ల (జనంసాక్షి ): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టౌన్ కమిటీ, మండల కమిటీ ఎన్నికలు నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ అధ్యక్షతన ప్రాథమిక పాఠశాల నందు, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్, జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాలకీడు మండల ఇన్చార్జి ఇంజమూరి మల్లయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ హుజూర్నగర్ ఇన్చార్జి ఎడవల్లి చంద్రయ్య మాదిగలు ఎన్నికలు నిర్వహించారు. నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాదిగ, ఉపాధ్యక్షులు ఇంజమూరి యల్లయ్య మాదిగ, ప్రధాన కార్యదర్శి ఇంజమూరి వెంకన్న మాదిగ, కార్యదర్శి నన్నెపంగు సైదులు,అధికార ప్రతినిధి ఇంజమూరి శంకర్,కార్యవర్గ సభ్యులుగా అమరవరపు కార్తీక్, సంపతి అంజయ్య, ఇంజమూరి శ్రీనివాస్, పోతుగంటి సైదులు ఏ గురవయ్య, డి.రవి, తుడుం అజయ్, ఎన్నికైనారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు ఇంజమూరి శ్రీకాంత్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ జూలై 7న జరిగే జెండా పండుగను విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మార్పీ జెండా దిమ్మె శంకుస్థాపన చేశారు.